యువత సైన్యంలో దేశ సేవ చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని యువతకు జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా సచివాలయంలో త్రిసాయుధదళాల పతాకదినోత్సవము సందర్భంగా సాయుధ దళాల అధికారుల నుండి గౌరవ వందనం స్వీకరించి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షన్మోహన్ మాట్లాడుతూ దేశ సేవలో విశిష్ట సేవలందించి వారి ప్రాణాలను సైతం లెక్క చేయక ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత సైన్యములో మాతృభూమికై విశిష్టసేవలను అందిస్తూ తమ జీవితాలను త్యాగము చేసిన వీరజవానులను, త్రిసాయుధ దళా లలో ప్రస్తుతము విశేష సేవలతో దేశ సౌభాతృత్వమును

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 8 డిసెంబర్ 2023 8పేజీలు

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు పూర్తి

అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం

----- ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు -----

విశాలాంధ్ర- తిరుపతి : భారీ వర్షాల కారణంగా తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతలాకుతలమైన విద్యుత్ సరఫరాను అతి తక్కువ సమయంలో పునరుద్ధరించామని ఎపిఎస్పిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సిఎండి సంతోష రావు గత మూడు రోజులుగా నెల్లూరు జిల్లాలోనే వుంటూ సరఫరా పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ఉధృతి కొనసాగుతున్న ప్రాంతాల్లో కూడా సంస్థ అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం ప్రశంసనీయమన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గృహ, తాగునీటి సరఫరా కోసం అవసరమైన విద్యుత్ సర్వీసులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించినట్లు తెలియజేశారు. నీటి ప్రవాహం తగ్గిన తర్వాత శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు పనులను పూర్తి చేస్తామని తెలిపారు.భారీ వర్షం కారణంగా సంస్థ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన 11.53 లక్షల విద్యుత్ సర్వీసులకు గురువారం సాయంత్రానికి సరఫరాను పునరుద్ధరించామన్నారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333 కాల్ చేయవచ్చని, అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

అన్నదాతకు విత్తన కష్టం

---- దిష్టి బొమ్మల్లా రైతు భరోసా కేంద్రాలు ----

విశాలాంధ్ర–తొట్టంబేడు : తూర్పు మండలాల్లో అన్నదాతకు విత్తన కష్టం వచ్చింది. విత్తనాలు, ఎరువులు అందించాల్సిన రైతు భరోసా కేంద్రాలు దిష్టి బొమ్మల్లా మారాయి. ఫలితంగా అన్నదాతలు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వారు విత్తనం ధర పెంచేసి రైతులను దోచుకుంటున్నారు. అవసరం ఉన్నప్పుడు విత్తనం సరఫరా చేయక పోవడంతో ప్రభుత్వంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కేవీబీపురం, సత్యవేడు, వరదయ్యపాళెం, పిచ్చాటూరు, నాగలాపురం, నారాయణవనం తదితర మండలాల్లో రబీ సీజనులో వేలాది ఎకరాల్లో వరి పంట సాగు చేస్తారు. ఇందులో చాలా మంది తెలుగుగంగ కాలువపై ఆధారపడి సాగు చేస్తారు. అయితే ఈ ఏడాది రబీ సీజను ఆరంభంలో ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వర్షం తక్కువగా కురిసింది. ఖరీఫ్ లో

కూడా లోటు వర్షపాతం నమోదైంది. వందేళ్ల చరిత్రలో ఈ ఖరీఫ్ లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది.

2లో

మిచౌంగ్ భీభత్సం

- కూలిన నిమ్మ, మామిడి, అరటి, జామాయిల్ తోటలు నష్టాలు
- విషాదంలో రైతాంగం

మిచౌంగ్ తుఫాన్ గూడూరు నియోజకవర్గంలో తీవ్ర భీభత్సం సృష్టించింది. వేల ఎకరాలలో వరినారు, పైరు కుళ్లిపోయింది. వందల ఎకరాలలో నిమ్మ, మామిడి, అరటి, మిరప వంటి ఉద్యానవన పంటలూ ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా గూడూరు మండలం చెన్నూరు పంచాయతీ పరిధిలో రైతులు లక్షల రూపాయల నష్టాన్నిచవిచూడాల్సి వచ్చింది. దీంతో గూడూరు మండలం చెన్నూరు గ్రామ రైతాంగం విషాదంలో మునిగిపో యింది. తుఫాన్ కారణంగా వీచిన గాలులు, వర్షానికి వరి పంట నీట మునిగింది. నిమ్మ, మామిడి, అరటి, జామాయిల్, సవక చెట్లు . గత వారం రోజులుగా వర్షంలో నాని ఉండడంతో ధాన్యం మొలకలు ఎత్తుతున్న పరిస్థితి. పంట కోసి నూర్పిలు చేస్తే కనీసం ఖర్చులు కూడా రావని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పెంచిన నిమ్మ, మామిడి, అరటి తోటలు నేలకొరగడంతో ఆవేదన మిగిల్చిందని చెన్నూరు రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని చెన్నూరు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

2లో

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళా శక్తి పథకం ద్వారా ఎస్ హెచ్ జి సభ్యులకు ఆటోలు పంపిణీ

- జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తెలిపారు. గురువారం చిత్తూరులో డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం ద్వారా 12 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు జెసి ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో మహిళలు అవకాశాలను

2లో

ఆశా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటియుసి

----- తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద ఆశా కార్మికుల వినూతన నిరసన -----

విశాలాంధ్ర- తిరుపతి: ఆశా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటియుసి ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు హేమావతి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్ శివ యూనియన్ జిల్లా కార్యదర్శి చాముండేశ్వరులు మాట్లాడుతూ ఆశా కార్మికులకు అనేక సమస్యలతో ఉన్నారని ప్రభుత్వం అధికారులు హామీలు ఇచ్చారు తప్ప అమలు చేయడం లేదని వాటిని అమలు చేయాలి అని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరుగుతోంది అందులో భాగంగానే మనం ఇక్కడ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందిఆశా కార్మికులకు డిఎంహెచ్వో గారి సంతకం తోటి గుర్తింపు కార్డు ఇవ్వాలి అని ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలి అని గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని పింఛన్ సౌకర్యం 10 వేల రూపాయలు ఉండాలని అర్హులైన ఆశా కార్మికులను ఎ. ఎమ్ ఎన్ ఓ లుగా ప్రమోషన్ ఇవ్వాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి.. వైఎస్ మణి. సిపిఐ మండల కార్యదర్శి మోహన్ రెడ్డి. ఏఐటీయూసీ నాయకులు కార్తీక్. ఆశ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేశ్వరి .ఆఫీస్ బేరర్స్ శశిరేఖ, ధనమ్మ,మారెమ్మ. భారతి.మాధవి. అనసూయ. చంద్రకళ. మెహర్ నిషా. వెంకట రమణమ్మ. ధనలక్ష్మి చిట్టెమ్మ మరియు ఆశా కార్మికులు పాల్గొన్నారు.

మిచౌంగ్ భీభత్సం

విశాలాంధ్ర - గూడూరు : తుఫాన్ కారణంగా దెబ్బతిన్న తోటలను స్థానిక సచివాలయం ఆర్ బీకే ప్రతినిధి దివ్య పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రతిపాదనలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు దివ్య తెలిపారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తున్న విలేకరులతో చెన్నూరు రైతులు మాట్లాడారు.

గత పదిహేనేళ్లుగా ఇంతటి భీభత్సాన్ని చూడలేదు : చేవూరు విజయ్ మోహన్ రెడ్డి : గత పదిహేనేళ్ల కాలంలో మిచౌంగ్ తుఫాన్ సృష్టించినంత భీభత్సాన్ని చూడలేదని వైసీపీ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి అన్నారు. పెద్ద సమపెద్ద మామిడి చెట్లు కూలిపోయాయన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు.

పది ఎకరాల నిమ్మతోట ధ్వంసమైంది : రైతు వేణురెడ్డి

చెన్నూరు సమీపంలోని తన పదెకరాల నిమ్మ తోట ధ్వంసమైందని రైతు వేణురెడ్డి వాపోయారు. పదేళ్లుగా పెట్టుబడులు పెడుతూ సాగు చేసుకుంటున్న తోటలోని 90 శాతం నిమ్మ చెట్లు వేళ్లతో సహా మట్టిలో నుండి పెకలించుకుని పడిపోయాయన్నారు. పిందెలన్నీ రాలిపోయాయన్నారు. దీంతో ఎకరానికి లక్ష రూపాయల వరకూ నష్టం వాటిల్లనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

అన్నదాతకు విత్తన కష్టం

(మొదటి పేజీ తరువాయి) ఈ కారణంగా కండలేరు జలాశయంలో కూడా నీటిమట్టం తగ్గి పోయింది. వర్షాభావంతో కండలేరు నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగం చాలని... తెలుగుగంగ ఆయకట్టు రైతులు సాగు పంటలు సాగు చేయొద్దని ఆ శాఖ అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో రబీ సీజను ఆరంభమైనా తెలుగుగంగ ఆయకట్టు రైతులు వరి సాగు చేయడానికి సాహసించలేదు. ఇదే అదనుగా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. రబీ సీజను ఆరంభమైనా రైతుల అవసరాలకు తగిన విధంగా ప్రభుత్వం విత్తనాలను అందుబాటులో ఉంచలేదు. రైతు భరోసా కేంద్రాల్లో నామమాత్రంగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచారు. రైతుల అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో లేకపోవడంతో మొదట్లో కూడా రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది. తుఫాను రాకతో....బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో తూర్పు మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షంతో శ్రీకాళహస్తి నీటిపారుదల శాఖ పరిధిలో 11మండలాల్లో గల 905 చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ఇక కాళంగి, అరణియార్ జలాశయాలు కూడా నిండి పోయాయి. ఈ నేపథ్యంలో అన్నదాతలు సాగు సిద్ధమయ్యారు. అయితే వారికి అందుబాటులో విత్తనం లేదు. ఈ కారణంగా రైతులు విత్తనం కోసం ప్రైవేటు వ్యాపారుల వద్దకు క్యూ కడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో గల ఓ వ్యాపారి గురువారం ఒక లారీ వరి విత్తనం తెప్పించారు. ఇది నాణ్యతగా ఉండటంతో విత్తనం కోసం రైతులు ఎగబడ్డారు. ఈ వ్యాపారి వద్దకు శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ తదితర మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. విత్తనం తక్కువగా ఉండటం... రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. విత్తన వ్యాపారి కూడా వీరిని నియంత్రించడానికి సాధ్యం కాలేదు. విత్తనం వేయడం ఇప్పటికే ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట దెబ్బతిన్న వారికే రాయితీ విత్తనాలు విత్తనం కోసం రైతులు ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. మిచౌంగ్ తుఫానుతో పంట దెబ్బతిన్న వారికి మాత్రమే రాయితీ విత్తనాలు ఇవ్వడానికి వ్యవసాయశాఖ సన్నాహాలు చేస్తోంది. తుఫానుతో పంట నష్టపోయిన వారికి కేఎన్ఎం, నెల్లూరు క్రాస్ విత్తనాలు మాత్రమే రాయితీపై ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఈ రకం విత్తనాలపై రైతులు ఆసక్తి చూపడం లేదు. అయినా ఇవే ఇస్తామని ప్రభుత్వం మొండిగా చెబుతోంది. ఈ కారణంగా అన్నదాతలు విత్తనం కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి అన్నదాతలకు రాయితీపై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయాల్సి ఉంది.

యువత సైన్యంలో దేశ సేవ చేయాలి: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) స్వేచ్ఛాస్వాతంత్రములను, దేశసరిహద్దులను కాపాడుటలో నిరంతరము సేవలను అందిస్తున్న సైనికుల, వారి కుటుంబసభ్యుల, మాజీ సైనికుల త్యాగనిరతిని స్మరించుకుందామన్నారు.ఈ పవిత్ర దినమును ఘనముగా జరుపుకొనుటలో ప్రతిపౌరుడు సంఘీభావము తెలుపుతూ తమవంతుగా త్రివిధ దళాల పతాక దినోత్సవానికి విరివిరిగా విరాళాలు ఇచ్చి భారత సైన్యములో మాతృభూమికై విశిష్టసేవలను అందిస్తున్న వీరజవానుల త్యాగనిరతిని స్మరించుకొవాలని తెలిపారు ఈ కార్యక్రమము నందు సైనిక సంక్షేమ పర్యావేక్షకులు రజాక్ ఖాన్,వెంకట ప్రమోద్ కన్నా, యన్.సి.సి కెడెట్స్, మాజీ సైనికుల సంఘము, చిత్తూరు జిల్లా అధ్యక్షులు మనిచంద్ర, సురేంద్ర బాబు, కార్యదర్శి మాజీ సైనికులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

(మొదటి పేజీ తరువాయి)అందిపుచ్చుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు మహిళా శక్తి పథకం ఒక వరం లాంటిదని దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎంత ఉన్నత ఆశయంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. నేడు మహిళలు ఆర్టీసీ ,లారీ డ్రైవర్లుగా రాణిస్తున్నారని, మహిళా శక్తి లబ్ధిదారులు తీసుకున్న ఆటోలను అమ్ముకోవడం ఇతరులకు లీజుకు ఇవ్వడం చేయరాదన్నారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్వయంగా ఆటో నడుపుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలన్నారు. మహిళా శక్తి ద్వారా ఆటోలు పొందిన లబ్దిదారులకు జిల్లా అధికార యంత్రాంగం పరంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. డి ఆర్ డి ఏ పిడి తులసి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల్లోని అర్హత కలిగిన మహిళలకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలతో ఈ ఆటోలను పంపిణీ చేస్తున్నామని, వీటిని చక్కగా వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో తొలి విడదల ఎంపికైన లబ్ధిదారులకు విజయవాడలో ట్రాఫిక్ నిబంధనలతో పాటు డ్రైవింగ్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్టు చెప్పారు. ఈ పథకం యధావిధిగా కొనసాగుతుందని అయితే అప్పు లేకుండా వివోలో తీర్మానం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. తొలి విడతలో ఆటోలను పొందిన సంఘ సభ్యులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి అర్హత కలిగిన లబ్ధిదారులకు మహిళా శక్తి పథకం ద్వారా ఆటోలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లు వెంకటేష్, రవి ,పలువురు ఏపీఎం లు ,స్వయం సహాయక సంఘ సభ్యులు ,జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

------ తహసిల్దార్ భార్గవి ------

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మానవ మనుగడకు మానవుని జీవనాభివృద్ధికి ఆరోగ్యవంతమైన శరీరం అవసరం కోసం, ఆహారం ఎంతో ప్రాధాన్యం గనుక అన్నం పరబ్రహ్మ స్వరూపం ప్రతి ఒక్కరూ తృప్తిగా భోజనం చేయాలని తహశీల్దార్ భార్గవి కోరారు మండల కేంద్రంలో తుఫాన్ బాధితులైన గిరిజనులకు గురువారం అన్న దానం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషికి ఆకలి తీర్చేది ఆహారం ఈ ఆహారాన్ని నేలపాలు చేయకుండా ప్రతి ఒక్కరు సంతృప్తిగా భుజించాలన్నారు తుఫాన్ నేపథ్యంలో ఆకలికి తో ఆందోళన చెంది ఉంటారు, ఈ శరీరానికి పుష్టికరమైన శుద్ధఆహారం అత్యవసరమన్నారు, కాయ కష్టం చేసుకుని మీరు అర్ధాకిలతో వెళ్ళకూడదన్నారు, గిరిజన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని వారికి తెలియపరిచారు, తహసిల్దార్ స్వయంగా గిరిజనులకు భోజనం వడ్డించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, కాటూరు విఆర్ఓ రంగయ్య, జగదీష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ పట్టాదారులు నుండి కాపాడండి

---- సంగవరం దళితులు వినతి ----

విశాలాంధ్ర - బాలాయపల్లి : మండలం లోని సంగవరం గ్రామంలో అగ్రవర్ణాలకు చెందిన పులి మునిరత్నమ్మ నకిలీ పట్టాలు సృష్టించి తమను సాగు చేయకుండా అడ్డుకుంటుందని సంగవరం దళితులు బాలాయపల్లి డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. బాధితుల కథనం మేరకు తమ గ్రామానికి చెందిన గోనుగొడుగు నిరంజన్ వారసత్వ భూమి సర్వే 161–లో ఎకరా యాభై సెంట్లు భూమి ని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటే మా గ్రామ భూస్వామి సంజీవరెడ్డి భార్య మునిరత్నమ్మ నకిలీ పట్టా సృష్టించి తమను సాగుచేయకుండా ఇబ్బందులు కు గురి చేస్తుందని తహసీల్దార్ సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో సంగవరం ఎస్సి కాలనీ వాసులు ఉన్నారు.

నేటి నుంచి విత్తనాలు పంపిణీ: ఏఓ

విశాలాంధ్ర - దక్కిలి : తుఫాన్ వల్ల నష్టపోయిన వరి రైతులకు 80% సబ్సిడీలో విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిని విజయభారతి పేర్కొన్నారు. గురువారం తుఫాన్ కారణం వల్ల నష్టపోయిన వరి నాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పంట నష్టం ఏ రైతుకు జరిగిందో పూర్తి వివరాలు రైతు భరోసా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది నమోదు చేస్తున్నారని తెలియజేశారు. మండలంలో 200 ఎకరాలు వరి నట్లు దెబ్బతిన్నాయి అని చెప్పారు. అందులో 10 హెక్టార్లు వరి నారు మడులు,70 హెక్టార్లు వరినట్లు పూర్తిగ దెబ్బతిన్నాయని చెప్పారు. నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం 80% సబ్సిడీతో విత్తనాలను ఇస్తుందన్నారు,ఎన్ ఎల్ ఆర్ 34449,కె ఎన్ ఎల్ 1638 రకాలకు శుక్రవారం నుండి అందుబాటులో ఉంటాయని తెలియజే శారు. అభివెంట రైతులు తదితరులు ఉన్నారు.

నేడు వాకాడు బాలిరెడ్డిపాలెం
తుఫాన్ బాధితులతో ముఖాముఖి పరామర్శించనున్న సిఎం

విశాలాంధ్ర– తిరుపతి : మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో తిరుపతి జిల్లాలో దెబ్బ తిన్న ప్రాంతాల సందర్శనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తుఫాన్ బాధితులతో ముఖాముఖి మాట్లాడడానికి వాకాడు మండలం బాలిరెడ్డిపాలెంకి డిసెంబర్ 8 న (నేడు) రానున్నారని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి తెలిపారు.గురువారం మధ్యాహ్నం స్థానిక వాకాడు ఎంపిడిఓ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, జెసి డికె బాలాజి, ఎంఎల్సి మెరుగ మురళి, చంద్ర శేఖర్ రెడ్డిలతో కలిసి సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం శుక్రవారం ఉదయం ఎన్ బి ఆర్ కె కళాశాల, కోట మండలం నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుండి బయల్దేరి బాలిరెడ్డిపాలెంలో అక్కడ ప్రాంతాన్ని పరిశీలించి తుఫాన్ బాధి తులతో ముఖాముఖి మాట్లాడతారని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు, శానిటేషన్, మెడికల్ ఏర్పాట్లు, సేఫ్ రూమ్ ఏర్పాటు తదితరాలు ఉండాలని అన్నారు. తుఫాన్ సహాయక చర్యలు సంబంధిత శాఖలు కొనసాగించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గూడూరు కిరణ్ కుమార్, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దళితులమనే వివక్ష చూపిస్తున్న పంచాయతీ కార్యదర్శి

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : దళితులమనే వివక్షతో తమపై అవమానకరంగా దురుసుగా వ్యవహరిస్తున్నారని వరదయ్య పాలెం పంచాయతీ కార్మికుల ఆవేదన దళితులమనే చిన్నచూపుతో తమను అవమానకరంగా దురుసుగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి తీరుపై పారిశుధ్యకార్మికులు తాగునీటి సరఫరా ఎలక్ట్రీషియన్ సిబ్బంది గురువారం విధులు బహిష్కరించి పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తమకు న్యాయం జరిగేవరకు విధుల్లో పాల్గొనబోమని పంచాయతీ సిబ్బంది ఆందోళన చేశారు సమాచారం అందుకున్న ఏపీ రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు ఎంపిడిఓ సుబ్రమణ్యం రాజులి ఇరువర్గలతో చర్చించి ఇకపై అలాంటి పరిస్తితి పునరావృతం కాకుండా హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

రెవెన్యూ టైటిల్ చట్టాన్ని
తక్షణమే ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర– సత్యవేడు:రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రెవెన్యూ టైటిల్ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని పలువురు న్యాయవాదులు ఆందోళనకు దిగారు.గురువారం స్థానిక జ్యూడిషల్ కోర్టులో న్యాయవాదులు పలువురు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు(జూనియర్) మాట్లాడుతూ రెవెన్యూ టైటిల్ చట్టం ప్రమాదకరమన్నారు.ఈ చట్టంలో భూ హక్కుదారులకు సంబంధించి కమిటీ నిర్ణయం శిరోధార్యమన్నారు. కమిటీ తీసుకునే నిర్ణయంపై కోర్టులో సవాల్ చేయడానికి కూడా వీలుండదన్నారు.అందువల్ల రెవెన్యూ టైటిల్ చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదుల బార్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్,కోశాధికారి జానయ్య,న్యాయవాదులు పిడి వెంకటేశులు,బాలకృష్ణారెడ్డి, చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 10న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో తిరువడి సన్నిధి ఉత్సవం

విశాలాంధ్ర– తిరుపతి : తిరుపతి లోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో కార్తీక మాసంలో చివరి ఆదివారమైన డిసెంబరు 10న తిరువడి సన్నిధి ఉత్సవం జరుగనుంది.ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఎదురు ఆంజనేయస్వామివారి మూలవర్లకు తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు ఉభయ నాంచారులతో కలిసి శ్రీ గోవిందరాజస్వామి వారి ఉత్సవమూర్తులను ఆంజనేయస్వామివారి సన్నిధికి వేంచేపు చేసి ఏకాంతంగా తిరుమంజనం చేపడతారు. అక్కడ ఆస్థానం అనంతరం ఉభయనాంచారులతో కూడిన గోవిందరాజస్వామివారు, ఆంజనేయస్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపుగా గోవిందరాజస్వామివారి ఆలయానికి తీసుకెళతారు. దీంతో తిరువడి సన్నిధి ఉత్సవం ముగుస్తుంది.

150 చెరువులకు 'మిచౌంగ్' దెబ్బ

----- శాశ్వత మరమ్మతులకు రూ.90కోట్లు అవసరం -----

విశాలాంధ్ర-తొట్టంబేడు: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మిచౌంగ్' తుఫానుతో శ్రీకాళహస్తి నీటి పారుదల శాఖ పరిధిలో సుమారు 150 చెరువులు దెబ్బతిన్నట్లు ఆ శాఖ ఈఈ మదన గోపాల్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల పరిధిలోని 11మండలాల్లో 905 చెరువులు ఉన్నాయన్నారు. మిచౌంగ్ తుఫానుతో కురిసిన భారీ వర్షానికి అన్ని చెరువులు నిండి పోయాయన్నారు. భారీ వర్షానికి నీరు పెద్ద మొత్తంలో నీరు రావడంతో సుమారు 150 చెరువులు దెబ్బతిన్నయన్నారు. ఈ చెరువులకు తాత్కాలిక మరమ్మతుల కోసం రూ. 2కోట్లు అవసరం ఉంటుందని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ఈ చెరువులు శాశ్వత మరమ్మతులు చేయడానికి రూ. 90కోట్లు అవసరం ఉంటుందన్నారు. ఇందులో కాళంగి రిజర్వాయరు మరమ్మతుల కోసమే రూ. 48కోట్లు అవసరం అన్నారు. వర్షానికి దెబ్బతిన్న చెరువులకు మరమ్మతులు చేయిస్తామన్నారు.

స్విమ్స్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్

విశాలాంధ్ర- తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీలో ఫిజియాలజి విభాగం నందు పరిశోధనలు నిర్వహించిన విద్యార్థిని మనోహరన్ హరిప్రియ కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్.డి) పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.స్విమ్స్ పరిశోధక విద్యార్థిని శ్రీమతి మనోహరన్ హరిప్రియ మెడికల్ ఫిజియాలజి విభాగం క్రింద ఫిజియాలజి నందు ఎఫెక్ట్స్ ఆఫ్ హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ ఆన్ ఆక్సిడేటివ్ స్ట్రెస్ మార్కర్స్ ఇన్ పేషంట్స్ విత్ కరోనరీ ఆర్టరి డిసీస్ అనే అంశముపై పరిశోధనను నిర్వహించారు.స్విమ్స్ ఫిజియాలజి విభాగం ప్రొఫెసర్ మరియు చీఫ్ గైడ్ డా.ఎన్. శర్వాణి పర్యవే క్షణలో మనోహరన్ హరిప్రియ సమర్పించిన ఈ గ్రంథాన్ని యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు పరిశీలించి పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.వనజాక్షమ్మ అధికారంగా ప్రకటించారు.ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థినిని మనోహరన్ హరిప్రియను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్. డీన్ డా.అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ మరియు వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, అభినందనలు తెలియచేసారు.

జగన్ పరిపాలనలో సుఖ సంతోషాలతో ప్రజలు

శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం, పోలి పంచాయతీలో " ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలనే " కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటున్నారని తెలియజేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివిధ పథకాల ద్వారా ప్రజలకు మంచి చేయడం అనేది చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి సచివాలయకన్వీనర్ మావిళ్ళపల్లివెంకటేష్,గుణ, అశోక్, ప్రకాష్,కోటి,పాపయ,గ్రామవాలంటీర్లు,సెక్రటరీలుగ్రామప్రజలుపాల్గొన్నారు.

ఓటరుగా పేరు నమోదు చేసుకోండి

--- వినుత కోటా ---

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఓటరు జాబితాలో పేరు లేని వారు ఈ నెల 9వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా సూచించారు. ఈ మేరకు ఆమె గురువారం శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో ఓటరు నమోదు కార్యక్రమం అవగాహన కల్పించారు. జనసేన పార్టీ ఐటీ సభ్యుల ద్వారా ఓటు లేని వారికి ఓటరు నమోదు చేయించారు. అలాగే ప్రజలకి తమ ఓటు ఉందో లేదో పరిశీలించుకునే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ప్రజల తలరాతలు నిర్దేశిస్తుందన్నారు. ఓటు విలువ అందరూ గ్రహించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 9వ తేదీ లోపు ఓట్లు నమోదు చేసుకోవాలన్నారు. మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవాలన్నారు. అలాగే ఓటరు జాబితాలో దొంగ ఓట్లు ఉన్నట్లైతే అభ్యతరాలు తెలపాలన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో జనసేన నాయకులు, జనసైనికులు పరిశీలించి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, రవి కుమార్ రెడ్డి , పేట చంద్ర శేఖర్, లక్ష్మి, రాజ్య లక్ష్మి , కవిత , శారద ,గాయత్రి , జ్యోతి రామ్, ఉదయ్ , రాజేష్, సురేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులను ఆదుకోండి: సీపీఎం

విశాలాంధ్ర-తొట్టంబేడు: మిచౌంగ్ తుఫాను బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య డిమాండు చేశారు. సీపీఎం నేతల బృందం బుధవారం తొట్టంబేడు మండలంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. ఈదులగుంట, చెంచులక్ష్మి కాలనీ, తంగేళ్ల పాలెం శ్రీరామ్ నగర్ కాలనీ, బోనుపల్లి, కంచనపల్లి, చేమూరు, చియ్యవరం తదితర గ్రామాల్లో పర్యటించి తుపాను బాధితులను పరామర్శించింది. ఆస్తి, పంట నష్టాలపై ఆరా తీసింది. ఈ సందర్భంగా అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ... మిచౌంగ్ తుపాను తొట్టంబేడు మండలంలో తీవ్ర నష్టాన్ని కలగజేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెయ్యి ఎకరాల్లో వరి పంటలు నీటమునిగాయని తెలిపారు. వందల సంఖ్యలో ఇల్లు దెబ్బతినడంతో పేదలు ఐదు రోజులపాటు నిరాశ్రయులయ్యారని వాపోయారు. ముంపు ప్రాంతాలైన ఈదులగుంట, చెంచులక్ష్మి కాలనీ, శ్రీరామ్ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరి పూరిల్లు కూలిపోయాయని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి తుఫాను నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని కోరారు. బాధితులకు తక్షణ సాయంగా ప్రభుత్వం ఇస్తామన్న రూ. 2, 500 ఆర్థిక సాయం, 20 కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయాలని డిమాండు చేశారు. తందనంతరం తుఫాను నష్టంపై తొట్టంబేడు తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనగడం గురవయ్య, గంధం మణి, వెలివేంద్రం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి సహాయ నిధిని గురువారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధధుసూదనరెడ్డి ఇద్దరికి అందజేశారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడుకు ఎన్. ఉషకు రూ. 30వేలు, రేణిగుంట మండలం దొడ్లమిట్టకు చెందిన మునిరెడ్డికి రూ. 30వేలు వంతున చెక్కుఅందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీనేతలు భాస్కర్, తిరుకాల మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల బారిన పడకుండా

ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-చిల్లకూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు రాకుండా దూరంగా ఉంటాయని చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు భావనారాయణ మండల ప్రజలకు సూచించారు. చేతులను శుభ్రం గా కడుగుకోవాలని ,వీలైనంత వరకు తాజాగా ఉన్న ఆహరం తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలని కోరారు. వర్షాలు తగ్గుముఖం పట్టాయని , యంపిడివో సూర్య సాయి ఆధ్వర్యంలో, గౌరవ ప్రజాప్రతినిధుల మద్దతు, యంయల్ ఏ వెలగపల్లి వరప్రసాద్ సహకారంతో, పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు ,ఏయన్ యంలు , ఆశా కార్యకర్తలు మురుగునీరు తొలగించి, కాలువల పూడికతీత, బ్లీచింగ్ చల్లడం , మంచినీటి ట్యాంక్ లను శుభ్రపరచడం,త్రాగు నీటిని క్లోరినేషన్ చేయడం జరుగుతాయని తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు.

డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం

డిసెంబరు 17వ తేదీ నుండి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై

విశాలాంధ్ర- తిరుపతి: తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 17వ తేదీన తెల్లవారుజామున 12.34 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ ఉదయం నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా ధనుర్మాస ఘడియలు 2024 జనవరి 14న ముగియనున్నాయి.

ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం...: పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

ఆండాళ్ తిరుప్పావై పారాయణం...: 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర -రామచంద్రాపురం : మండలంలోని కమ్మపల్లి పంచాయతీ సిద్దేశ్వర ఎస్టీ కాలనీ, నెన్నూరు, సి రామాపురం పంచాయతీల్లోని కరుణా కాలనీ వరద బాధితులకు గురువారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేతులు మీదుగా నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం, కందిపప్పు, వంట నూనె, ఉప్పు వంటి సరుకులను అందించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ మండల పార్టీ అధ్యక్షుడు యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షుడు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, మహేంద్రరెడ్డి, కొట్టే వేణనాథంరెడ్డి, పుష్ప కాంత్ రెడ్డి, ఎంపిటిసిలు కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, యెద్దుల రాజేష్,గురుస్వామి రెడ్డి, శేషాద్రి రెడ్డి, టెండూల్కర్, స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ చిన్న వేంకటేశ్వర్లు వి ఆర్ ఓ లు ప్రసాద్, నాగజ్యోతి,జ్ఞాన్సీ తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో గ్రామాలు

యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్న విద్యుత్ అదికారులు

విశాలాంధ్ర-చిల్లకూరు: తుఫాను ప్రభావంతో వీచిన తీవ్ర గాలుల తాకిడికి విద్యుత్ సరఫరా వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో మండలపరిదిలోని గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. విధ్యుత్ శాఖ ఎఇ పి. మునిశేఖర్ మాట్లాడుతూ మండల పరిదిలోని చిల్లకూరు, అంకులపాటూరు , చింతవరం మరియు వరగలి సబ్-స్టేషన్ ల పరిదిలో 128 విద్యుత్ స్తంభాలు, 45 ట్రాన్సుఫారాలు , 9 కిలోమీటర్ల విద్యుత్ కండక్టర్, 5.5 కిలోమీటర్ల ఎబి కేబుల్ పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. ఉన్నతాధికారులు దెబ్బ తిన్న మెటీరియల్ అందచేయడం తో , తాను తమ సిబ్బంది తో కలసి యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేసుకుంటూ ముందుకు పోతున్నామని ముందు గా అంకులపాటూరు, చింతవరం సబ్-స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సరఫరా ప్రారంభించామని , సాద్యమైనంత త్వరలోనే అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేస్తామని గురువారం చెప్పారు.

నారాయణ పర్యటనను జయప్రదం చేయండి : సీపీఐ

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లాలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ శుక్రవారం పర్యటించనున్నారని ఆ పర్యటనను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూళ్లూరుపేట, గూడూరు ప్రాంతాలలో మిచౌంగ్ తుఫాన్ భీభత్సంతో నష్ట పోయిన రైతులను, కూలిపోయిన ఇళ్లను ఆయన పరిశీలిస్తారన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సీవీఆర్. కుమార్, చంద్రయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

రూ. 1.4 లక్షల ఆస్తి నష్టం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని నల్లజాలమ్మ వీధిలో యాసీన్ అనే వ్యక్తి ఇంట్లో గురువారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ అయింది. దీంతో ఇంట్లోని 1.40 లక్షల రూపాయల విలువ చేసే వస్తువులు కాలిపోయాయి. ఏసీ, ఫ్రిడ్జ్, వాషిం గ్ మిషన్, మిక్సీ, వంటి వస్తువులు కాలిపోవడంతో లబోదిబో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుడు యాసిన్ ప్లంబర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఒక్కసారిగా ఇంత ఆస్తినష్టం వాటిల్లడంతో లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది.

ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ప్రగతి సేవా సంస్థ, ఇన్నర్ వీల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలిల ఆధ్వర్యంలో సంయుక్తంగా గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో డాక్టర్ సిఆర్. రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జనార్దన్ రెడ్డి, రోహిణిల సహకారంతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం 30 మందికి పౌష్టికాహారం పంపిణీ చేశారు. అలాగే 50 మందికి చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని బెడ్ షీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన, ఆంధ్ర మహిళా మండలి ఫాస్ట్ ప్రెసిడెంట్ స్నేహలత, లక్ష్మి, వి. ధనుర్జ, కోఆర్డినేటర్ దామోదర్, వెంకటేశ్వర్లు, ప్రగతి సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, సెక్రెటరీ చంద్రశేఖర్ మరియు కుటుంబ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాకాటి రామ్మోహన్, పురందర రాజు, శివాని స్టడీ సర్కిల్ శివకుమార్ రెడ్డి, వెంకట కృష్ణయ్య, కృష్ణారెడ్డి, పెంచలయ్య, ప్రసాద్, శ్రీహరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు

ఎకరాకు రూ. 30వేలు పరిహారం అందించాలి

---- కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన ----

విశాలాంధ్ర - గూడూరు : మిచౌంగ్ తుఫాన్ తో నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేల రూపాయల నష్టపరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు పంటా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ జిల్లాలో తీవ్ర భీభత్సం సృష్టించిందన్నారు. రైతులకు భారీగా నష్టం వాటిల్లిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలన్నారు. నీటి సరఫరా సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిల్లకూరు మండలం ప్రెసిడెంట్ వేమయ్య, గూడూరు మండల ప్రెసిడెంట్ బండి భాస్కర్ రెడ్డి, దర్శి నాగభూషణం, శ్రీహరి, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులను ఆదుకోవాలి

---- బొజ్జల రిషితారెడ్డి ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తుఫాను బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం మహిళా నేత బొజ్జల రిషితారెడ్డి డిమాండు చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం 35వ వార్డు పరిధిలో గల ఏఎంపుత్తూరులో పర్యటించారు. శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, యూనిట్ ఇంచార్జి ఆర్ముగం, వార్డు ఇంచార్జి దొరబాబు, ఈశ్వర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాంబాబు, మల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... మిచౌంగ్ తుఫానుతో శ్రీకాళహస్తిలో వందలాది కుటుంబాలు వీధిన పడ్డారన్నారు. తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్రవాడ ప్రవీణ్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కాసరం రమేష్, పవ్రజం కిషోర్, డీవీ నారాయణ, మునిరాజా నాయుడు, ఖాదర్ బాషా, భాస్కర్ గౌడ్, యంయస్ రెడ్డి, దేవి మోహన్, వినయ్, సాయి నాయుడు, మీర్జా, మురళి, దిలీప్, మునిసుబ్బా రెడ్డి, తిరుపాల్, కృష్ణమ నాయుడు, సురేష్, చుక్కల రమేష్, రామకృష్ణ, రామచంద్రయ్య ,పురుషోత్తం నాయుడు, కరీం, పవన్ నాయుడు, రవి, సురేష్ నాయుడు, రవీంద్ర నాయుడు, కిట్టు, దయాకర్, యశ్వంత్, హేమంత్, విక్కీ ఖాదర్, ప్రవీణ్ చౌదరి, బాలాజీ రెడ్డి, కృష్ణవేణి, మల్లీశ్వరి, చంద్రమ్మ, సుమతి, కుమారి, సుజాత, పద్మ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

ఆహార పంపిణీ

విశాలాంధ్ర -వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం కొరిడి. బాబురావు సూళ్లూరుపేట మండలం పరిధిలో ఉపాధ్యాయుగా విధులు నిర్వహిస్తున్నారు సూళ్లూరుపేట నియోజకవర్గం మిచెన్ తుఫాను ప్రభావంతో ప్రజలు ఎక్కడికక్కడ ఇళ్లలోనే ఉండిపోవడంతో దుకాణాలు మూతపడ్డాయి .గోపారెడ్డి పాలెం గ్రామంలో మిచాంగ్ తుఫాన్ ప్రభా వంతో సరి అయిన గూడు లేని వివిధ గిరిజనులు ప్రభుత్వ గృహాలలో తలదాచుకుని వర్షం కారణంగా అన్నం వండుకునే పరిస్థితి లేక ఆహారానికి ఇబ్బంది పడటం తెలుసుకున ఉపాధ్యాయులు బాబురావు సొంత ఖర్చుతో సుమారు 200 మందికి ఆహారం పంపిణీ చేయడం జరిగింది.

80 శాతం ప్రభుత్వ రాయితీతో వరి విత్తనాలు

-ఎవో గూడూరు భవాని

విశాలాంధ్ర - చిల్లకూరు : తుఫాను ప్రభావంతో బారీ వర్షాల కారణంగా వరినారుమడులు పూర్తిగా దెబ్బతిన్న రైతాంగానికి వరి విత్తనాలు 80శాతం ప్రభుత్వ రాయితీ తో అందచేయడం జరుగుతుందని ఎవో భవాని గురువారం ప్రకటించారు మెట్టపంటలైన మినుము, పెసర ఉద్యానవన పంటలు నిమ్మ, మామిడి తదితర వాటికి జరిగిన నష్టం సర్వేలతో అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదికలను ఇచ్చి, ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్రుష్టి కి వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ద్వారా తీసుకుని వచ్చి, రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.

ముక్కంటి సేవలో విశ్రాంత ఐఏఎస్ అధికారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం విశ్రాంత ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మం డలి అధ్యక్షులుఅంజూరు.తారకశ్రీనివాసులు,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి: సిపిఐ

విశాలాంధ్ర - వెంకటగిరి: తుఫాన్ కారణంగా చేనేత కార్మికులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లిపాడు బాలకృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెంకటగిరి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు గత 20 రోజులుగా వర్షాలతో తుఫానులతో మగ్గాలు సక్రమంగా పనిచేయక చేనేత కార్మికులు కనీసం తిండికి కూడా నోచుకోని వ్యతిరేని పరిస్థితుల్లో జీవిస్తున్నారని వారిని ప్రభుత్వం వెంటనే పదివేల రూపాయల నగదును 100 కేజీల బియ్యాన్ని పాడైపోయినమగ్గాలకు 20 వేల రూపాయల , పొడుగు గుడ్డ తదితరుల వస్తువులను అందజేయాలని ఉపవృత్తులైన రాటం, కండెలు చుట్టే కార్మికులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు మాడ మునిరాజా, భోగ గ గోపాల్ ఏవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సాయి జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కలవగుంట భరత్ రెడ్డిని కలసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం వైసీపీ యువనేత, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డిని గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని దక్షిణ కైలాసనగర్ లో ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కలిశారు. కలవగుంట భరత్ రెడ్డి, పల్లవి దంపతులకు ఇటీవల త్రిషికారెడ్డి జన్మనిచ్చింది. ఈ విషయం తెలుసు కున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి స్వయంగా కలవగుంట భరత్ రెడ్డి ఇంటికి వెళ్లారు. భరత్ రెడ్డి కుమార్తె త్రిషికారెడ్డిని దీవించారు. అనంతరం కలవగుంట భరత్ రెడ్డితో సుమారు రెండు గంటల పాటు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై ఆయ నతో చర్చించారు. ఈయన వెంట పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రతి విద్యార్థి జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం మండలంలోని 80 పాఠశాలలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ జాతీయ క్రీడాకారులు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకే ప్రభుత్వం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు క్రీడా సామగ్రిని అందిస్తోందని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న క్రీడా సామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని చెప్పారు. పాఠశాలల్లో విధులు నిర్వహించే వ్యాయామ ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకుని పిల్లల్లో దాగి ఉన్న క్రీడలను వెలికి తీయాలని సూచించారు. అలాగే పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేందుకు మండలంలోని అన్ని పాఠశాలకు పెనాయిల్, రూమ్ స్ప్రే, తో పాటు బ్యాషన్, ఫ్లోర్ క్లీనర్ వంటి అదునాతన మైన పరికరాలకు ఉపాధ్యా యుల కు అందించారు. ఈ క్రమంలో భాగంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యులకు క్రీడా సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళీ, ఏఈ నాగభూషణం, హెచ్ఎంలు, పీడీలు పాల్గొన్నారు.

విజయానంద రెడ్డి చే క్రిస్మస్ కానుకలు పంపిణీ

విశాలాంధ్ర -చిత్తూరు: సీఎం జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో పేదలకు సేవ చేస్తున్న ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయనందరెడ్డి ఆకాంక్ష నెరవేరాలని క్రిస్మస్, సీఎం పుట్టినరోజు సంధర్భంగా మత పెద్దలకు క్రిస్మస్ కానుక పంపిణి అద్భుత కార్యక్రమం అంటూ క డిప్యూటీ సీఎం నారాయణ స్వామి కొనియాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం, క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు, పాస్టర్లకు క్రిస్మస్ కానుకను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి చేతుల మీదుగా ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ విజయా నంద రెడ్డి పంపిణీ చేశారు. చిత్తూరులోని విజయనంద రెడ్డి కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాస్టర్లకు క్రిస్మస్ కానుకను పంపిణి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మాట్లాడుతూ పేదవాడికి సేవ చేయాలన్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఆలోచనలను సాకారం చేస్తూ ఆయన బాటలో విజయానంద రెడ్డి అన్నివర్గాల ప్రజలకు సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విజయానంద రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 21 తేదీన సీఎం జన్మదినము, క్రిస్మస్, సంక్రాంతి సందర్భంగా చిత్తూరులోని 50 వేల మందికి మహిళలు దుస్తులను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువు వైసీపీ నేతలు పాస్టర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - పలమనేరు :మా తండ్రి గారైన దండపల్లి క్రిష్టప్ప గారి 6వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడ అయ్యంరెడ్డిపల్లి, శ్రీరంగరాజపురం, సాంబార్ పూర్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు 100 మంది విద్యా సామాగ్రిని అయన కుమా రులైన రామమూర్తి, జగదీశ్వర్, గురుమూర్తి వారి కుటుంబ సభ్యులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బంగారు గొలుసు దొంగ అరెస్ట్

----- 30 గ్రాముల బంగారు చైన్ స్వాధీనం -----

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : బంగారు గొలుసు దొంగ అరెస్ట్ చేసి 30 గ్రాముల బంగారు చైన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పుత్తూరు పరమేశ్వరమంగళం గ్రామంలో నివసిస్తున్న మునస్వామి నాయుడు భార్య మేడలో బంగారు గొలుసు అపహరించిన విషయం తెలిసిందే. ఇన్స్పెక్టర్ అఫ్ పోలిస్ కె . లక్ష్మి నారాయణ వివరాలు మేరకు నిందితుడు తమిళనాడు రాష్ట్రం అరియలూరు జిల్లాకు చెందిన రమేష్ కుమారుడు ఆర్. రంజిత్రావు (22) పరమేశ్వర మంగళం వద్ద గల కేకేసి కాలేజీ లో ఎల్ ఎల్ బి ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇతను పరమేశ్వర మంగళం నందు నివసించు బాబు అనుసతని ఇంట్లో, అతని స్నేహితుడు హరీష్ తో కలిసి అద్దెకి ఉంటున్నాడు. చెడు వ్యసనానికి అలవాటుపడి, డబ్బులు అవసరం ఉన్నందున దొంగతనం చేయడానికి నిర్ణయించుకున్నాడు. కొద్ది రోజులుగా ప్రక్కింట్లో కాపురం ఉంటున్న ఇద్దరు వయసు పైడిన ముసలోళ్లని గమనిస్తూ ఉండి, నాగరత్నమ్మ అను ముసలి ఆమె మెడలో బంగారు తాళిబొట్టు, చైన్ ఉండడం గమనించినాడు. ఎవరూ లేనిది గమనించి, ఆమె కిచెన్ లో ఉండగా, ఇంటి లోకి వెళ్లి, ఆమె మెడలో ఉన్న తాలిబోట్టును బలవంతంగా లాగుతుండగా, అమె అరచింది. అమె అరిస్తే ఎవరైనా వస్తారని, ఆమెను చంపివేసైన ఆమె మెడలో ఉన్న చైను ను లోక్కొని వెళ్ళాలని అనుకొని, అమెను చేతితో గొంతు పైన కొట్టి, ఆమె చీరతో ఆమె గొంతుకి చుట్టి చంపబోయాడు. ఆమె స్పృహతప్పి పడిపోవడంతో చైన్ ను లోక్కొని పారిపోయాడు. మంగళవారం రూమ్ లో దాచి పెట్టిన చైన్ ను తీసుకొని వేపగుంట క్రాస్ వద్ద వాళ్ళ ఊరికి వెళ్ళడానికి బస్సు కోసం వేచి ఉండగా వెళ్లి పట్టుకున్నట్లు ఇన్స్పెక్టర్ అఫ్ పోలిస్ కె . లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ నెల 4 తేదీ సాయంత్రం 05.00 గంటలకు పుత్తూరు మండలం వేపగుంట క్రాస్ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి ఒక బంగారు తాళిబొట్టు, బంగారు మెడ గొలుసు, సుమారు 30 గ్రాముల బరువు, సుమారు రూ. 1,20,000 విలువ గల సొత్తును స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

ప్రత్యేక ప్రతిభా వంతులపై వివక్షత వద్దు

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రత్యేక ప్రతిభా వంతులపై వివక్షత చూపడం నేరమని, వారికి అండగా నిలిచి ఆదరించాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభా వంతుల దినోత్సవాన్ని పురస్కరించుకిని గురువారం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం భవిత కేంద్రంలో అందించే ఫిజియో థెరఫీని సద్వినియోగం చేసుకుని వికల తత్వానికి విముక్తిని పొందాలన్నారు. నేటి ప్రత్యేక ప్రతిభా వంతులే రానున్న పోటీ ప్రపంచలో రాణించే శాస్త్రవేత్తలన్నారు. ప్రత్యేక ప్రతిభా వంతులను తల్లిదండ్రులు భారంగా బావించకూడదని, వారికి ఇష్టమైన రంగాన్ని గుర్తించి ప్రోత్సాహిస్తే వారు మహోన్న శక్తులుగా మారగలరలని, అలాంటి వారు బంగారు పథకాలను అందుకున్న వారు ఎందరో ఉన్నారని చెప్పారు. విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకు రాణించాలని పిలుపు నిచ్చారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఎం. విజయ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభా వంతులకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య సౌకర్యాలు కల్పించి వారిలో దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు భవిత కేంద్రాల్లో ప్రత్యేక మైన ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యాబోధనల ద్వారా ప్రత్యేక ప్రతిభావంతులు నేను కూడా అందరితో సమానమని దృఢ సంకల్పాని తీసుకు రావడం జరుగుతుందన్నారు. ఫ్యారా గేమ్స్ ద్వారా ప్రత్యేక ప్రతిభా వంతులు నైపుణ్యత బాగా కలిగి ఉంటారుఅనంతరం అనంతరం సర్పంచ్ ధనంజయ వర్మ మాట్లాడుతూ భవిత విద్యార్థుల సౌకర్యం కోసం భవిత కేంద్రానికి ర్యాంపు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు నాగభూణమ్మ, కిరణ్ కుమార్, ఎఈ నాగభూషణంతో పాటు అనేక మంది ఆర్థిక సహాయాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ప్రత్యే క ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఎంపీపీ చేతుల మీదుగా బహు మతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళీ, ఆర్కేఎస్సార్ హెచ్ఎం కోటేశ్వరరావు. బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం గాయత్రీదేవీ, సహిత ఉపాధ్యాయులు సింధూజ,రేఖ, ఉపాధ్యాయులు ధనంజయులు, సీఆర్పీలు పలువురు పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరు ఆరో అడిషనల్ సెషన్ జడ్జి 2020 సమోదు కాబడిన హత్య కేసులో ముద్దాయికి గురువారం జీవిత ఖైదు విధించడమైనది. వివరాలులోకి వెళితే ఐరాల మండలం వి. ఎస్. అగ్రహారం గ్రామంలో నివాసముంటున్న సుస్మిత (34) మహిళ హత్య కేసులో నిందితుడైన తన భర్త జగదీశ్వర్ రెడ్డి (40) ఆమెపై అనుమానం పెంచుకొని 25-05-2020 తేదీన వారి ఇంటిలోనే రాత్రి సమయంలో ఆమె గొంతు కోసి హత్య చేయడమైనది. హత్య జరిగిన సమయంలో చనిపోయే ఆమె కేకలు విన్న కుమార్తె వచ్చి చూడగా తల్లి రక్తపు మడుగులో చనిపోయి ఉన్నది. ఆమె కూతురు ఐరాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేశారు. అప్పటి చిత్తూరు వెస్ట్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి విచారణ అధికారిగా నియమించగా కేవలం ఒక్క రోజులోనే 26-05-2020 ముద్దాయిని వైయస్ గేటు వద్ద అరెస్టు చేసి దర్యాప్తు నిమిత్తం రిమాండ్ కు పంపించారు. సదరు కేసు విచారణ పూర్తి అయ్యి గురువారం సదరు తీర్పులో భాగంగా ముద్దాయి జగదీశ్వర్ రెడ్డి కి ఆరవ అడిషనల్ కోర్టు చిత్తూరు జడ్జి శాంతి ముద్దాయికి జీవిత ఖైదు విధించింది. సదరు కేసులో ముద్దాయికి శిక్ష పరుటకు కృషి చేసిన కల్లూరు ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఐరాల ఎస్ఐ వెంకటేశ్వర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హిమబిందు మరియు కోర్టుకు సాక్షాలను సకాలంలో హాజరు పరిచిన కోర్టు పర్యవేక్షణ హెడ్ కానిస్టేబుల్ మనీ, కోర్ట్ కానిస్టేబుల్ దామును చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

రక్తదానం సమాజ బాధ్యత

విశాలాంధ్ర - కార్వేటినగరం: రక్తదానం అనేది మనందరి సమాజ బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజియులురెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రెడ్డిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా స్విమ్స్ బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని తెలియజేశారు. రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు, అలాగే అపోహలను స్విమ్స్ బ్లడ్ బ్యాంకు ఇన్చార్జి డాక్టర్ సురేష్ క్షుణ్ణంగా వివరించారు. రక్త ప్రతి ఏడాది ఇవ్వడం వల్ల ఆ వ్యక్తి ఎపుడు ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు. రక్తదానానికి 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి కళాశాల అధ్యాపకులు సర్టిఫికేట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి, ఆధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యంఆచారి. సుబ్బారావు, డాక్టర్ బాబు, ఎస్. కార్తీక్, శివరామకృష్ణ, విశ్వనాథరెడ్డి, లావణ్య, ప్రసాద్, బోధనేతర సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

డైట్ ఆధ్వర్యంలో 11న జిల్లా స్థాయి సంగీత, నాటక పోటీలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు 11న ఒక్క రోజు మాత్రమే నిర్వహించ నున్నట్లు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ప్రతిభ గల విద్యార్థులను జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య సంస్థలకు చెందిన అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 9,10, 11,12వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన డానికి అర్హులన్నారు.మొత్తం 10 కళారూపాల్లో పోటీలు ఉంటుందని పేర్కొన్నరు. నాట్యం(సాంప్రదాయ, జానపద) గాత్ర, సంగీత, (వర్కసీన్, విభాగాల్లోను మెలోడీ), ద్విమితీయ,త్రిమితీయ చిత్రణ, సాంప్రదాయ బద్ధ ఆట బొమ్మలు, ఆటలు, నాటకం (ఏకపాత్రాభినయం) విభాగాల్లోనూ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఒక విద్యా సంస్థ నుండి ఒక్కొక కళా రూపంలో ఒక బాలుడు, ఒక బాలిక మాత్రమే విడి విడిగా పాల్గొనాలన్నారు. గత సంవత్సరం 2022లో జరిగిన కళాఉత్సవ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలు పొందిన విజేతలు ఈ ఏడాధి పోటీల్లో పాల్గొనడానికి అనర్హుల న్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు కళా రూపానికి సంబందించిన అవసరమైన సామగ్రిని వారే తెచ్చుకోవాలని సూచించారు. ప్రతి కళా రూపానికి 5 నిమషాలు సమయం ఇవ్వబడునని. ఆశక్తి కలిగినవారు డైట్ అధ్యాపకురాలు పీ. నిర్మల- 9985897519. సునీత -9492653001, పీఎస్ అనిత- 7780229110 నంబర్లకు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా సంప్రదించి వివరాలను తెలుసుకోవచ్చన్నారు. పోటీల్లో పాల్గొనేవారు తమ వివరాలను, పోటీ అంశాన్ని పై తెలిపిన వారితో పాటు డైట్ మొయిల్ డీఐఇటీసీ హెచ్ఎచ్ఐటీటీ జీమెయిల్ డాట్కమ్కు పంపించాలని కోరారు. పోటీ దారులు 11వ తేదీ సోమవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు డైట్కు చేరుకోవాలని ప్రిన్సిపాలే పేర్కొన్నారు.

అర్హులైన వారికి పరిహారం చెల్లించాలి :ఎమ్మెల్యే ఆదిమూలం ఆదేశం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులు పరిహారం కోసం నివేదికలు తయారుచేసి అర్హులైన వారిని గుర్తించి పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని సత్యవేడు శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు మండలంలో గురువారం వర్ష ప్రభావంతో దెబ్బతిన్న పొలాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం క్షేత్రస్థాయిలో పరిశీలించారు పల్లమాల పంచాయతీలు నారుమడులను పరిశీలించారు బి ఎన్ కండ్రిగ పంచాయతీ పరిధిలో మిరప పంటను పరిశీలించారు అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో కాటూరు పంచాయితీలో తుమ్మలగుంట గిరిజనులకు 103 మందికి బియ్యం నూనె పప్పు దినుసులు పంపిణీ చేశారు, అయన మాట్లాడుతూ భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు తయారు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుని జిల్లా కార్యాలయంకు నివేదికలు పంపాలని కోరారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తక్షణ సహాయం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి, గోపాల్ రెడ్డి, కాటూరు ఎం పి టి సి రవి, తహసిల్దార్ భార్గవి ఇన్స్ పెక్టర్ వెంకటసుబ్బయ్య, అజయ్ కుమార్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి భారతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక ప్రతిభావంతులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రత్యేక ప్రతిభావంతులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారులు లలిత కుమారి, భాస్కర బాబులు అన్నారు. చంద్రగిరి పట్టణంలోని స్థానిక భవిత కేంద్రంలో గురువారం అంతర్యాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా

నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభా వంతుల పై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు.ఆనంతరం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకట రమణా రెడ్డి పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. భవిత కేంద్రం నందు పిల్లలకు అందిస్తున్న సేవలు, ఫిజియోథెరఫి, స్పీచ్ థెరఫి, మొదలగు శిక్షగా కార్యక్రమాలను పిల్లలకు అందేలా చూసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లలకు ప్రోత్సాహక బహమతులు అందజేశారు. పిల్లలకు ఉచితంగా భోజన సదుపాయం కల్పించిన కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డికి భవిత కేంద్రం సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు శ్యామలాదేవి,వెంకటరాజేశ్వరీ, పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కరెంటు స్తంభాన్ని ఢీకొన్న ఆటో ప్రయాణికులకు గాయాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నుండి శానంబట్ల వైపు సర్వీస్ రోడ్డు లో వెళ్తున్న ఆటో చంద్రగిరి బైపాస్ రహదారి సమీపంలో అదుపుతప్పి కరెంట్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ఘటనలో చంద్రగిరి లో సొంత పనులు ముగించుకొని ఆటోలో ప్రయాణిస్తున్న యిద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు. గాయాలైన వారి స్వస్థలం కొత్తశానంబట్ల గ్రామ వాసులు నాగరాజ్, రాజేష్ గా తెలిసింది. 108 వాహనం ఆలస్యం కావటంతో స్థానికులు క్షతగాత్రులను ఓ ఆటోలో చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెన్నేరి సరిహద్దు వద్ద ప్రభుత్వ భూములు గోవింద..!

చోద్యం చూస్తున్న సత్యవేడు రెవెన్యూ అధికారయంత్రాంగం

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండలం దాసుకుప్పం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువయ్యాయి.ఇప్పటికే ఈ పంచాయతీ సంబంధించిన విలువైన ప్రభుత్వ భూములు అన్యక్రాంతమైనట్టు ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.అక్కడ స్థానిక ప్రజాప్రతినిధుల అండతో భూబకాసురులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడంలో వెనుకాడడం లేదు.కొంత పట్టా భూములు ఉంటే చాలు పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అందులో పాగావేయడం షరా మామూలుగా మారిపోయింది.ఇందుకు చెన్నేరి, పుదుకుప్పం సరిహద్దులో ఆక్రమానికి గురి అవుతున్న విలువైన ప్రభుత్వ భూములే నిదర్శనంగా నిలుస్తోంది.సత్యవేడు నుంచి ఊతుకోట ప్రధాన మార్గంలో ఓ ప్రైవేట్ ఫామ్ హౌస్కు సమీపంలో సత్యవేడు పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడికి సంబంధించి కొంత స్థలం ఉంది.మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ స్థలంలో ప్రస్తుతం తారు మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఈ మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటు స్వంతంగా చేసుకుంటున్నారా? లీజుకు ఏమైనా ఇచ్చారా అన్నది తెలియాల్సి ఉంది.అయితే ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కంచె నిర్మాణం చేయడం విమర్శలకు దారి తీస్తోంది. సర్వే నెంబరు 224/1 సిలో దాదాపు 80 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కంచెను నిర్మించేశారు.ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం అక్రమ గురైన ప్రభుత్వ భూమి దాదాపు 50 లక్షల రూపాయలు విలువ చేస్తుందని స్థానికులు పలువురు పేర్కొంటున్నారు.పైగా ప్రధాన రోడ్డు మార్గానికి ఆనుకొని ప్రభుత్వ భూమి ఉండడంవల్ల దీని విలువ కూడా భారీ స్థాయిలో ఉంటుందని పలువురు చెబుతున్నారు.అయితే మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటు ముసుగులో యదేచ్ఛగా ప్రభుత్వ భూములు కూడా ఆక్రమించుకొని స్వంత స్థలంలో కలిపేసుకోవడం విమర్శలకు దారితీస్తోంది.ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని దర్జాగా కంచెను నిర్మించిన సంబంధిత రెవెన్యూ అధికారులు చోద్యం చూడడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా పంచాయతీ అధికారులు సైతం దీనిపై ప్రేక్షక పాత్ర వహించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. రాజకీయ అండదండలతో ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకోవడం ఇక్కడ సర్వసాధారణంగా మారిపోతుంది. ఇప్పటికైనా సంబంధిత సత్యవేడు రెవెన్యూ అధికారులు దీనిపై స్పందించి సత్యవేడు టు ఊతుకోట ప్రధాన రోడ్డు మార్గంలో చెన్నేరి సరిహద్దు వద్ద ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడడానికి తగు చర్యలు తీసుకోవడంతో పాటు కంచెను తొలగించి ప్రభుత్వ భూమికి విముక్తి కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

ముంపుబాధితులకు యుగంధర్ సహాయ సహకారాలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : మీచౌంగ్ తుఫాన్ ఎఫెక్ట్ వరదయ్యపాలెం మండలం అతలాకుతలం అయిన పరిస్థితి అందరికి తెలిసిందే..మూడు రోజులు కనీస మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజలు, ఐదు రోజులు కావొస్తున్న ఎండిఓ, తహసిల్దార్ కార్యాలయాలు, ఇందిరానగర్ ఎస్ టీ కాలనీ, రాజీవ్ నగర్, లక్ష్మీపురం శ్రీనివాసపురం(మిట్ట హరిజన వాడ), గోపాల్ రావు కాలనీ, చెన్నవారపాలెం , కాంబాకం, సి ఎల్ ఎన్ పల్లి మొదలగు గ్రామాలలో విద్యుత్ సరఫరా ఇంకారాకపోవడంతో అక్కడి ప్రజల పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్న వరదయ్యపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి విద్యుత్ మరమ్మతుల కోసం తనవంతు బాధ్యత గా జేసీబీ ఏర్పాటు చేసారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి లు విద్యుత్ అధికారులు, సిబ్బందికి ఏమి కావాలో దగ్గర ఉండి చూసుకుంటున్నారు.టీడీపీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి విద్యుత్ పునరుద్దరణకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.2కోట్లతో మాడ వీధులకు విద్యుత్ వెలుగులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడవీధుల (తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధి)కు రూ. 2కోట్లతో విద్యుత్ వెలుగులు నింపడానికి రంగం సిద్ధం చేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి విజ్ఞప్తి మేరకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ నిధులతో ఈ విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర దేవదాయశాఖ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. భక్తి భావన పెంపొందించే విధంగా ఈ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా ఒక వీధిలో నందీశ్వరుడు... మరో వీధిలో ఏనుగు, మరొక వీధిలో సర్పం, ఇంకో వీధిలో సాలె పురుగు ఆకారాలు ఉండేవిధంగా విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయనున్నారు. ఇక నాలుగు వీధుల్లో సాధారణం(కామన్)గా త్రిశూలం ఏర్పాటు చేయనున్నారు. మాడవీధుల్లో విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయడానికి దేవదాయశాఖ అనుమతి ఇవ్వడంతో టెండర్ ప్రక్రియకు ఆలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇరవై రోజుల వ్యవధిలో టెండరు ప్రక్రియ పూర్తి చేసి విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు ప్రారంభించనున్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు:మండల పరిధిలోని సుగాలి మిట్ట పంచాయతీ పరిధిలో గురువారం రోజున వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుగాలి మిట్ట ప్రాంతంలో వైయస్సార్ పార్టీ జెండాను ఎగరవేసి సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విదేవిధంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. అందులో భాగంగా ప్రజలు కావాల్సినవన్నీ అభివృద్ధి సంక్షేమ రూపంలో నేరుగా లబ్ధిదారులు ఖండిస్తూ ప్రజాభిమానాన్ని పొందడం జరిగిందన్నారు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కోట్ల రూపాయల్లో నిధులు ఖర్చు చేసి గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి తోడ్పాటు అందించడం జరిగిందన్నారు గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యమైంది అన్నారు అమ్మ ఒడి జగనన్న తోడు జగనన్న ఆసరా నాడు నేడు పాఠశాల అభివృద్ధి రైతు భరోసా కేంద్రాలు ఆరోగ్యశ్రీ 108 సచివాలయం వ్యవస్థ రైతు భరోసా ఇలా అన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అంకితం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మా పార్టీ నాయకులు వెళ్తుంటే ప్రతి ఇంటిలో లక్ష నుండి రెండు లక్షలు మూడు లక్షలు వరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరడం జరిగిందన్నారు ఇలా మన కోసం మన సంక్షేమం కోసం కష్టపడే ముఖ్యమంత్రిని రాబోయే 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో అధిక స్థానాల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు మన నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మన నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.మూడు ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడం జరిగిందని వార్తని ప్రతిపక్ష నాయకులు కుట్రపూరితంగా అడ్డుకొని రైతులు నోట్లో మట్టి కొట్టడం జరిగిందన్నారు అలాంటి ప్రతిపక్ష నేతలు మీ ఇంటి వద్దకు వస్తే తరిమి తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు అభివృద్ధికి సహకరించాలి తప్ప కుట్రలు చేయడం ఎంతవరకు తగును అని ప్రశ్నిస్తున్నానన్నారు మన నియోజకవర్గ కోసం పాటుపడిన మంత్రి ఎంపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఏకపక్షంగా పనిచేయాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అమరాత్ రెడ్డి ఆర్టీసీ మద్దూర్ యూనియన్ నాయకులు జయరాం రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగ రెడ్డి వైస్ ఎంపీపీ కొమ్మరి రమణ సర్పంచ్ శ్రీనివాసులు దేవమ్మ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏనుగులు ఉన్నాయి జాగ్రత్త

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం పాళెం, దేవళంపేట పంచాయతీ పరిధిలో ఏనుగులు సంచరిస్తున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై రవి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పాళెం, దేవళంపేట పంచాయతీలలో గురువారం ఏనుగులు సంచారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అపగాహన కల్పించారు. ప్రజలు ఎవరు ఒంటరిగా పొలాల వద్దకు వెళ్లకూడదని ఏనుగులు కనబడితే ఫోటోలు తీయడం చేయరాదని అన్నారు. పిల్లలకు పలు సూచనలు చేశారు. ఎస్ఐ వెంట కానిస్టేబుల్ రశీద్,పి సి ముబారక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - పలమనేరు :విద్యార్థులలో క్రీడా నైపుణ్యం పెంపోందిచడానికి స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ విద్యార్థులలో క్రీడానైపుణ్యాలను పంపొందించడానికి మండలములోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్స్ సరఫరా చేయడము జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ పి . లీలరాణి మాట్లాడుతూ... మన ప్రభుత్వం విద్యార్థులకు వాలీబాల్, త్రోబాల్, బాస్కెట్ బాల్,హ్యాండబాల్, తన్నీకాట్,చెస్,షాట్టపుట్ 1,2,3, మరియు 4 కేజీ లవి, ఫుట్బాల్ మొదలైనవి ఇచ్చి ఉన్నారు. కావున విద్యార్థులు మెటీరియల్ ను సధ్వినియోగం చేసుకొని మంచి క్రీడాకారులుగా ఎదిగి కన్నా తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు సంపాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటానని తెలిపారు. అనంతరం బాలసుందరం మాట్లాడుతూ. .మెటీరియల్సను ఉపయోగించికొనేసి విద్యార్థుల మానసికవికాసాని, పోటీతత్వాన్ని అలవారచు కోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఈటి ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

గుడిపాల నూతన ఎస్సైగా రామ్మోహన్

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండల నూతన ఎస్సైగా రామ్మోహన్ సార్ గురువారం బాధ్యతలు చేపట్టారు, గతంలో బి.కొత్తకోట మండలం స్టేషన్లో పనిచేసేవారు బదిలీలపై గుడిపాల స్టేషనుకు ఈరోజు వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

కార్డ్ 2.0 రిజిస్ట్రేషన్ వెబ్సైట్ సేవలు ప్రజలు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - కుప్పం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్డ్ 2.0 ను స్థల విక్రయ, కొనుగోలు, అగ్రిమెంట్ , దాన పత్రాల రిజిస్ట్రేషన్ కొరకు తీసుకొచ్చిందని, దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుప్పం సబ్ రిజిస్ట్రార్ అన్నారు. మధ్యవర్తుల పై ఆధార పడకుండా , అవకతవకలకు నిరోధించడానికి కార్డ్ 2.0 సహాయపడుతుంది అని. నేరుగా ప్రజలే కార్డ్ 2.0 వెబ్సైట్ నందు రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకుని, రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులు బాటు వుందని, పత్రాలు రిజిస్ట్రేషన్ చేసేపుడు ఎవరయితే అమ్మడం కొనుగోలు చేయడం జరుగుతుందో వారికి ఆధార్ అనుసంధానం చేస్తూ వారికి వచ్చే ఓ.టీ.పి ద్వారా మాత్రమే కన్ఫర్మ్ చేశాక రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎవరికి లంచం ఇవ్వరాదని , మధ్యవర్తుల ను నమ్మవద్దని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరికీ డబ్బు ఇవ్వరాదని అన్నారు. కక్షి దారులు పూర్తిగా రిజిస్ట్రేషన్ రుసుములు ఆన్లైన్ లోనే చెల్లించి దస్తావేజు స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయం కు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు వచ్చిన వెంటనే సిబ్బంది ఎలాంటి అదనపు రుసుములు తీసుకోకుండా , దళారుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రే షన్కు సహాయపడగల రని అన్నారు. కక్షిధారుల దస్తావేజులు ను రిజిస్ట్రేషన్ చేయడానికి నేను మా సిద్ధంగా ఉన్నామని. ప్రజలకు ఎల్లవేళలా వారి రిజిస్ట్రేషన్ కు సంబంధించిన సందేహా లను నివృతి చేయడానికి నేను మా సిబ్బంది సిద్ధంగా ఉన్నామని కుప్పం సబ్ రిజిస్ట్రార్ అన్నారు.

నిర్విరామంగా అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఈరోజు 148 వ రోజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్య నాయుడు గారు అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు, ఇందులో పాల్గొన్న నాయకులు అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాజీ సర్పంచ్ రవి నాయుడు, కార్యదర్శి కిట్టు, తెలుగు అధ్యక్షుడు శంకర్ చౌదరి, సుబ్రహ్మణ్యం, జనార్ధన్,ఎత్తు రాజులు నాయుడు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో మాజీ మంత్రి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలం లోని రెండు పంచాయతీల లో గురువారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పరిగణించారు తుర్లపల్లి పంచాయతీలోని గుమ్మరాజుపల్లి కొత్తూరు తుర్లపల్లి నగిరేపల్లిలో మరియు కొలతూరు పంచాయతీలోని చదళ్ళవారిపల్లి ఉపొద్దురు కొలతూరు గుండ్ల పల్లి పాలేపల్లి గల్లవారిపల్లి మద్దలకుంటలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటించిన మాజీ మంత్రివర్యులు పర్యటించారు ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆయనకు గజపూల మాలలతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు తుర్లపల్లి గ్రామంలో ప్రత్యేకంగా నిమ్మకాయలతో గజమాలను తయారు చేయించి వేశారు తుర్లపల్లి కొలతూరులో పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి చలపతి మరియు నాయకులు బాలాజీ గణేష్ వెంకటరెడ్డి రాజారెడ్డి కృష్ణారెడ్డి మణి ఎండీ భాష పగడాల ప్రవీణ్ రోజారెడ్డి రాజారెడ్డి నారాయణ సుబ్రహ్మణ్యం మరియు జనసేన పార్టీ నాయకులు పసుపులేటి దిలీప్ నాగరాజ శివ అమర సోము పవన్ తదితరులు పాల్గొన్నారు.

నాడు- నేడులో జరుగుతున్న

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: -నాడు -నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడిలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం తురక పేట, ముప్పిరెడ్డి గారి పల్లెలో జరుగుతున్న అభివృద్ధి పనులసు గురు వారం ఆయన పరిశీలించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రాలలో అమలు చేస్తున్న పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంటసిద్ధరామయ్య, పోకల తాతయ్య , ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బందితదితరులు ఉన్నారు.

చిట్టిరెడ్డిపల్లిలో ఇంట్లో చోరీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : చెట్రెడ్డిపల్లిలో బుధ వారం అర్ధరాత్రి రెండు ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల వివరాలు మేరకు చిట్రెడ్డి పల్లి గ్రామానికి చెందిన జ యశ్రీ అనే మహిళ తమ బంధువుల వివాహం కోసం బుధ వారం ఉదయం కుప్పం కు వెళ్లా రు. ఇదే అదునుగా భావించిన దుండగులు అదే రోజు అర్ధరాత్రి జయశ్రీ ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటికి వేసిన బలమైన తాళాలను పగలగొట్టి ఇంటి లోపల బీరువా తలుపులు తెరచి అందులో ఉన్న సుమారు 40 గ్రాములు పైగా బంగారు నగలు, 50 వేలకు పైగా నగదును అపహరించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉదయం ఘటన స్థలాన్ని సిఐ కృష్ణారెడ్డి, ప్రత్యేక పోలీసు బృందం పరిశీలించి పలు ఆధారాలను సేకరించినట్లు సిఐ వెల్లడించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పూర్తి వివరాలు సేకరించి కేసు నమోదు చేశామని తెలియజేశారు. ఇదే గ్రామంలో మునెమ్మ ఇంటిలో కూడా దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

నీట మునిగిన పంట పరిశీలన

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలో ఏరువాక కేంద్రం వారు, చిత్తూరు శాస్త్రవేత్త మరియు సమన్వయకర్త అయినటువంటి రెడ్డి రాము, వ్యవసాయ అధికారి కలిసి మిచాంగ్ తుఫాన్ వల్ల అధిక వర్షాలు కురిసి పడిపోయిన మరియు నీటిలో మునిగిపోయిన వరి పంట పొలాలను సోమల, దిడ్డివారిపల్లి, నంజంపేట, ఆవులపల్లి పంచాయతీలలో పరిశీలించడం జరిగింది. ఆ పంచాయతీలలో రైతులతో కూడా మాట్లాడటం జరిగింది. తరువాత రైతులకు తగు జాగ్రత్తలు సూచించారు. నీటిలో మునిగిన వరి పొలాల్లో నీటిని కాలువలు తీసి బయటకు పంపించాలి, గింజ గట్టిపడే దశ మరియు కోత దశలో వున్న వరి పొలాలు మరియు నేలమీద వరిగిన వరి పంట పొలాల లో నీరు తీసివేయాలి, గింజలు మొలకలు రాకుండా ఉండ డానికి 5% ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలి, పిచికారీ చేసుకోవడానికి వీలు కాకపోతే ఎకరాకు 25 కేజీల రాళ్ల ఉప్పును పొలంపై వెదజల్లుకోవడం వలన గింజలు మొలక వచ్చే అవకాశాన్ని తగ్గించుకోవచ్చు అని తెలియ జేశారు. కళ్ళాల మీద వున్న ధాన్యం రంగు మారే అవకాశం వుంటుంది కాబట్టి నష్టాన్ని నివారించు కునేదుకు ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పును కలుపు కోవడం వలన గింజ మొలకె త్తకుండా నివారించు కోవచ్చు అన్నారు. ఎండ వచ్చిన తరువాత వెంటనే ఎండబెట్టి తూర్పార పట్టుకోవలెను అని సూచించారు. సోమల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక రైతు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా జాగ్రత్తలు పాటించా లన్నారు, తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి పంటలో నష్టాన్ని తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్తలు, మోహన్ రెడ్డి, విశ్వనాథ్గా, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముని జ్యోతి, వనజ, రాధిక, సుబ్రమణ్యం మరియు రైతులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

----- అగ్రి గోల్డ్ బాధితులు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష -----

విశాలాంధ్ర -చిత్తూరు: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సిపిఐ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు ఎమ్మార్వో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు .సిపిఐ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితుల నాయకులు హబీబుల్లా గోవర్ధన్, గిరిధర్, చంద్రశేఖర్ నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో, ఉమ్మడి జిల్లాలు తిరుపతి ,చిత్తూరు,అన్నమయ్య జిల్లాలోని సామాన్య ,మధ్యతరగతి ప్రజలు ,చిరు వ్యాపారస్తులు, కూలి పని చేసే ప్రజలు వారి కుటుంబం భవిష్యత్తు అవసరాల కోసం అగ్రిగోల్డ్ సంస్థలో వారి స్తోమత మేరకు పొదుపు చేశారని. కొన్ని సంవత్సరాలు తర్వాత అగ్రిగోల్డ్ సంస్థ అగ్రిగోల్డ్ కస్టమర్లను, ఏజెంట్లను మోసం చేయడం జరిగిందన్నారు. అగ్రిగోల్డ్ సంస్థలు కస్టమర్లు ను ఇబ్బం దులకు గురి చేసి అగ్రిగోల్డ్ సంస్థ ను నమ్మి నష్టపోయి డబ్బు పోగొట్టుకున్న కస్టమర్లు గత ప్రభుత్వంలో జరిగిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి రాతపూర్వకంగా బాధితులు తెలిపారు .అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేను అధికారంలోకి వస్తే అగ్రిగోల్డ్ బాధితులను న్యాయం చేస్తాను, అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలను ఆదుకుంటానని హామీ ఇచ్చార న్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్స రాలు పూర్తికావస్తున్న అగ్రిగోల్డ్ బాధితులను పట్టించుకోని పాపాన పోలేదని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. అగ్రిగోల్డ్ సంస్థకు సంబంధించిన కోట్లాది రూపాయలు ప్రభుత్వ అటాచ్ ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అగ్రిగోల్డ్ బాధితులకు తీరని అన్యాయం జరుగుతున్నది చిత్తూరు ఉమ్మడి జిల్లాలో కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులు అనారోగ్యంతో ఇబ్బందులు గురి కావడమే కాకుండా, గుండె నొప్పితో మానసిక శోభతో గురై మరణించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమస్యను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డిసెంబర్ 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా నాయకులు హబీబుల్లా ,గోవర్ధన్ ,చంద్రశేఖర్ తెలిపారు.నిరసన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి.సి.గోపీనాథ్, దాసరి చంద్ర , కే.రమాదేవి ,.లతారెడ్డి, హెచ్. బాలాజీ రావు,పి. గజేంద్ర బాబు లు అగ్రిగోల్డ్ బాధితులకు మద్దతుగా నిరసన దీక్ష లో పాల్గొన్నారు. నిరసన అనంతరం చిత్తూరు మండల తాసిల్దార్ మురళి కి వినతి పత్రం సమర్పించారు.

జాతీయ టైక్వాండో క్రీడాకారుడు మహేష్‌కు

రూ.20 వేల ఆర్థిక సాయం

----- 2024 ఒలంపిక్ లో విజేతగా నిలవాలని ఆకాంక్ష -----

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జాతీయ స్థాయి టైక్వాండో క్రీడలో రాణిస్తున్న తిరుపతి రూరల్ పరిధిలోని లింగేశ్వర నగర్ కు చెందిన మహేష్ కు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం తుమ్మలగుంట నివాసం వద్ద మహేష్ కు మోహిత్ రెడ్డి నగదును అందజేశారు. 2024 ఒలంపిక్స్ లో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. తండ్రి సాధారణ పెయిం టర్ కావడంతో చిన్నప్పటి నుంచి మహేష్ టైక్వాండో క్రీడపై ఆసక్తి పెంచుకొని కష్టప డ్డాడు. జాతీయస్థాయిలో 2022లో నేపాల్ తో పోటీ పడిన అంశాన్ని తెలియజేశాడు. ఢిల్లీ క్రీడా అకాడమీలో ఉంటూ 2024 ఒలంపిక్స్ పోటీలకు సిద్ధమవుతున్నట్టు వెల్లడించారు. ఈ క్రమంలో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందించిన సాయం మెరుగైన డైట్ తీసుకునేందుకు వినియోగిస్తానని స్పష్టం చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆర్థిక సాయం అందజేస్తున్న తుడా ఛైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర -చిత్తూరు : ఓటు హక్కు నమోదు, ఆవశ్యకత అంశాలపై ఏఈఆర్వో, కమిషనర్ అరుణ మార్గనిర్దేశంలో చిత్తూరు నగరపాలక సంస్థ పరిధి లోని పోలింగ్ కేంద్రాలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. వార్డు స్థాయిలో వార్డు సభల ద్వారా, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సంబంధిత సూపర్వైజర్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గురువారం పివికెఎన్ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. 18 సంవత్సరాలు పూర్తయిన వారు ఓటు ఎందుకు నమోదు చేసుకోవాలి? ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఆవశ్యకత? తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు తప్పనిసరిగా ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. వార్డు సభల్లో ఓటు హక్కు నమోదు, సవరణల అంశాల పైన స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ మీరా సాహెబ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు పక్రియను కార్యక్రమాన్ని

పారదర్శకంగా చేపట్టాలి

ఓటర్ల జాబితా ప్రక్రియలో బిఎల్వోల పాత్ర ముఖ్యమైనది : రాష్ట్ర కాలేజీ విద్య కమీషనర్, ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్

విశాలాంధ్ర- తిరుపతి : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర కాలేజీ విద్య కమీషనర్, ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాం బర్ నందు ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఈ ఆర్ ఓ లు, పొలిటికల్ పార్టీ నేతలతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రక్రియలు బిఎల్వోలు పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. ఈ ఆర్ ఓ లు, బిఎల్వోలు కలిసికట్టుగా ఎన్నికల ప్రక్రియకు పనిచే యాలని అన్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో బీఎల్‌వోలు ఓటర్ల నమోదు పక్రియను నిశితంగా పరిశీలించేలా కృషి చేయాలని తెలిపారు. బి ఎల్ ఓ లు అందురు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ నెల 9 వ తేదీ లోపు వాటర్ జాబితాకు సంబంధించిన మార్పులు చేర్పుల క్లెయిమ్స్ ను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను జనవరి 5 వ తేదీన ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. క్లైముల విషయంలో ఈ ఆర్ ఓ లు, బి ఎల్ ఓ లు దగ్గరుండి పక్రి యను పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని, మరణించిన వ్యక్తుల సమాచారాన్ని సంబంధించిన ధృవీకరణ పత్రాలను సరి చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ లు హరిత, శ్రీనివాసులు, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, తాసిల్దారులు , రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు విద్యార్థి సమీర్ ఎంపిక

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం కల్లూరు వి ఆర్ ఆర్ కళాశాల లో డిగ్రీ చదువుతున్న సమీర్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ సురేష్ బాబు తెలిపారు. డిసెంబర్ 9, 10 తేదీలలో బాపట్లలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో చిత్తూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు.

గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం

"ఆడుదాం ఆంధ్రా" పోస్టర్ ఆవిష్కరణ - సద్వినియోగం చేసుకోవాలన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ,విజేతలకు అందించే ట్రోఫీలను చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ గ్రామ,వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు అంచెలుగా నిర్వహించే పోటీలలో ప్రతి ఒక్క క్రీడాకారుడు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు.ప్రభుత్వం క్రీడాకారులకు మంచి భవిష్యత్తును కల్పించాలన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకుంటే అందుకు తగిన క్రీడా సామాగ్రిని కూడా పూర్తి ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సరదాగా ఆడుకునే కబడ్డీ,కోకో,వాలీబాల్, షటిల్ బ్యాట్మింటన్,క్రికెట్ ఆటలను ప్రధానంగా ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు.ఈ ఆటలు తెలిసిన క్రీడాకారులు పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి,సయ్యద్ సాహెబ్, జిల్లా పీఈటీల సంఘం కార్యదర్శి బొందు సుబ్రమణ్యంరెడ్డి, స్విమ్మింగ్ కోచ్ చక్రవర్తి, రెజ్లింగ్ కోచ్ లు సాయిసుమతి, హిందూజ, వాలీబాల్ కోచ్ మహాజాజ్ లు పాల్గొన్నారు.